స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 108 | శనివారం, 5 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 108 | SATURDAY, SEPTEMBER 5, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |









# నాణ్యతలో రాజీపడొద్దు

- హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం
- నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నారాయణపేట జిల్లా మద్దూరులో డిగ్రీ కళాశాల,
- గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం
- నేడు కొడంగల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు సీఎం చేతుల మీదుగా అవార్డులు
- నకిరేకల్‌లో నేడు పలు ప్రారంభోత్సవాలు, బహిరంగ సభ

నారాయణపేట/వికారాబాద్/కొడంగల్/దుద్యాల, సెప్టెంబరు 4 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో జరుగుతున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనులను, నారాయణపేట జిల్లా మద్దూరులో జరుగుతున్న డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో భాగంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజనీరింగ్, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్ కళాశాలలు, 430 పడకల ఆసుపత్రి, ఇతర భవనాల నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. తాను ఎడ్యుకేషనల్ హబ్‌కు వచ్చి 45 రోజులవుతోందని, కొన్ని నిర్మాణాల పనులు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గడువులోగా పనులు ఎలా పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. 2027 మార్చి నాటికి ఎడ్యుకేషనల్ హబ్‌లో అన్ని భవనాల నిర్మాణలు పూర్తయ్యేలా పనుల వేగం పెంచాలని స్పష్టం చేశారు. అలాగే, నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని, వాన నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాన్ని నిశితంగా పరిశీలించారు. ఫిజియోథెరపి భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం అక్కడున్న కార్మికులతో మాట్లాడారు. ఎన్నిరోజుల నుంచి ఇక్కడ ఎంత మంది పని చేస్తున్నారని ఆయన ఆరా తీయగా, వంద మంది పనిచేస్తున్నామని కార్మికులు చెప్పారు. సీఎం వెంట పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. అలాగే, కొడంగల్ నియోజకవర్గం మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన మిగతా 2లో..



2 లో..

# ఇస్రో నయా చరిత్ర

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి భూపరిశీలన ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి

- ఈవోఎస్-05 ప్రయోగం సక్సెస్
- 18.45 నిమిషాల్లోనే కక్ష్యలోకి చేర్చిన జీఎస్ఎల్వీ-ఎఫ్17
- 2 వరుస వైఫల్యాల తర్వాత ఇస్రో విజయం
- భూస్థిర కక్ష్యలోకి ఈవోఎస్-05 శాటిలైట్
- రక్షణ, విపత్తుల నిర్వహణలో గేమ్‌చేంజర్
- దేశం గర్వించే క్షణం: ప్రధాని నరేంద్ర మోడీ మోదీ



## స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలి

- ప్రభుత్వ నిర్ణయాలు మార్చే వరకు పోరాటం
- సీఎం ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడు: కవిత
- ఇంటర్ విద్యను తీసేయాలనుకుంటే కొరివితో తలగొక్కున్నట్టే
- రాంకీకి చెత్త సేకరణ అప్పగిస్తే స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొట్టినట్టే
- సీఎం ఇంటి ముందు వెయ్యి ఆటోల చెత్త పోస్తాం

2 లో..

# డేటా, ఏఐ రంగాలదే భవిష్యత్..

- కాన్‌స్టర్ నూతన కార్యాలయం ప్రారంభించిన కేటీఆర్
- డేటా, ఏఐ, కంటెంట్ రంగాలకు స్వర్ణయుగం రాబోతోంది
- టైర్–2, టైర్–3 నగరాల యువతలో అపారమైన ప్రతిభ, పట్టుదల



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (వార్తా వేదిక సూర్య):

డేటా, డేటా సెంటర్లు, సర్వర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), కంటెంట్ రంగాల్లో రానున్న రోజుల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) అన్నారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఫీనిక్స్ ప్రైమియా భవనంలో కాన్‌స్టర్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సంస్థ సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు మిగతా 2లో..

# 22ఏ జాబితా నుంచి రైతుల భూములు తొలగించాలి

- సిర్పూర్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (వార్తా వేదిక సూర్య):

సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాల రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని, వాటిని వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కౌటాలలో బీఆర్ఎస్ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ భూములను ఎలాంటి కారణం లేకుండా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావుకు కన్నీటిపర్యంతమై తమ గోడు వెళ్లబోసుకున్నారు. రైతుల సమస్యలను విన్న ఆయన మాట్లాడుతూ రైతుల భూములు 22ఏ జాబితాలో చేరడంతో బ్యాంకుల్లో రుణాలు పొందలేకపోతున్నారని, భూములను విక్రయించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం భూములు విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, ఎంఆర్ఓ నుంచి కలెక్టర్ వరకు తిరిగినా న్యాయం జరగడం లేదని అన్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే 42,867 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. కౌటాలలో 6,350 మిగతా 2లో..

# ఆంధ్ర పేపర్ మిల్లుపై చర్యలు తీసుకోండి

- వెంటనే సమన్లు జారీ చేయండి
- పుష్కరకాలంగా పన్ను ఎగవేత
- రూ.21.34 కోట్లు స్థానిక సంస్థలకు చెల్లించాలి
- పీసీబీకి డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు
- పేపర్ మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4 (వార్త వేదిక సూర్య):



రాజమహేంద్రవరంలోని ఆంధ్రా పేపర్ మిల్లుకు వెంటనే సమన్లు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతోందని, పన్నులు మాత్రం ఉద్దేశపూర్వకంగా ఎగ్గొడుతోందన్నారు. పన్ను చెల్లించాలని నోటీసు ఇచ్చిన ప్రతిసారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకు తిరుగుతోందని ఆక్షేపించారు. తప్పును సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించలేదని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రా పేపర్ మిల్లు తీరును శుక్రవారం 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'ఆంధ్రా పేపర్ మిల్లు పన్ను ఎగవేతకు దాదాపు పుష్కర కాలం కావస్తోంది. 2016 తర్వాత కాతేరు గ్రామ పంచాయతీకి కానీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌కు కానీ ఒక్క రూపాయి పన్ను కూడా మిగతా 2లో..



# బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి సీతక్క ఫైర్

- ఇతర పార్టీల నేతలతో నిండిన బీఆర్ఎస్..
- కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అనడం హాస్యాస్పదం
- ప్రజలకు మేలు జరుగుతుంటే ఓర్వలేక రాజకీయాలు..
- వ్యక్తిగత దూషణలు, కించపరిచే పోస్టర్లను సహించేది లేదు

ములుగు, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):

అన్ని రాజకీయ పార్టీల నుంచి నాయకులను పెద్ద ఎత్తున చేర్చుకుని బీఆర్ఎస్ 'నానాజాతి సమితి'గా మారిందని, అలాంటి పార్టీ కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అంటూ విమర్శించడం హాస్యాస్పదమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్‌లో టీడీపీ నుంచి వచ్చిన నాయకులు ఉన్నప్పుడు ఆ పార్టీని కూడా 'పచ్చ పార్టీ' అనాలా అని ప్రశ్నించారు. కేటీఆర్ ఇతర పార్టీల నాయకుల గురించి మాట్లాడే ముందు తన పార్టీ చరిత్రను ఒకసారి చూసుకోవాలని సూచించారు. గురువారం ములుగు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సీతక్క బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మిగతా 2లో..



# మహిళలకు రక్షణ కరవు

- రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలాయి
- తుక్కుగూడ నర్సు అత్యాచారం, హత్య కేసు నిందితుడికి ఉరిశిక్ష విధించాలి
- బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- గవర్నర్‌కు బీజేపీ మహిళా మోర్చా వినతి

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళలకు భద్రత కరవైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు తీవ్రంగా క్షీణించాయని బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి ఆరోపించారు. మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులను నిరసిస్తూ శుక్రవారం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి వినతిపత్రం సమర్పించింది. గవర్నర్‌ను కలిసిన అనంతరం శిల్పారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 28న తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను గవర్నర్ దృష్టికి మిగతా 2లో..

వార్త వేదిక సూర్య | VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY | సంపుటి:2 | సంచిక: 108 | శనివారం 5 సెప్టెంబర్, 2026

## స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలి

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

ఇంటర్మీడియట్ విద్యను తొలగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రస్తుత చెత్త సేకరణ విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇంటర్ విద్య ఎంతో బలంగా ఉందని, దాన్ని తొలగించాల్సిన అవసరం లేదన్నారు. అదే విధంగా ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులను రాంకీ సంస్థకు జీతగాళ్లుగా మార్చే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శుక్రవారం నాంపల్లిలో తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' సదస్సులో, అనంతరం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో కవిత మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య కారణంగా ఎంతో ప్రయోజనం పొందిన వ్యక్తిని తానని కవిత అన్నారు. మన విద్యా వ్యవస్థలో వచ్చిన మంచి మార్పుల కారణంగానే ఇంటర్ విద్య వచ్చిందని, తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్య ఎంతో మెరుగ్గా ఉందని తెలిపారు. అందుకే ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీల్లో గొప్ప ఇంజనీర్లుగా పనిచేస్తున్న వారిలో మన వాళ్లు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్ విద్య చాలా బాగుందని, దాన్ని మరింత బలోపేతం చేయాలే తప్ప తీసేయాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి సమస్య లేని వ్యవస్థను అవసరం లేకుండా సమస్యగా మార్చ వద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న కార్పొరేట్ విద్యలో కొన్ని లోపాలు ఉండొచ్చని, అయినప్పటికీ ఇంటర్ విద్య కారణంగానే ప్రపంచంలో మేధావులను తయారు చేయగలిగామని అన్నారు. "మెడకాయ మీద తలకాయ ఉన్నోడు ఇంటర్ విద్యను తీసేస్తామని అనడు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇంటర్ విద్యను తొలగించే నిర్ణయాన్ని తాము కచ్చితంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం నిర్ణయం మార్చుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనలు చూస్తుంటే భయమేస్తోందని కవిత అన్నారు. వైట్ కాలర్ ఉద్యోగాలు వదిలేసి బ్లూ కాలర్ ఉద్యోగాలు వెతుక్కోవాలని ఆయన చెబుతున్నారని, ఇంజనీరింగ్ వేస్ట్ అని, ఐటీఐ, పాలిటెక్నిక్ తీసేస్తామని అంటున్నారని విమర్శించారు. ప్రభుత్వాల ఆశయాలు హిమాలయాలంత ఉన్నతంగా ఉండాలి తప్ప పాతాళం అంత లోతుగా ఉండకూడదన్నారు. ఉద్యోగాల కోసం వెతుక్కునే వారిని కాకుండా ఉద్యోగాలు కల్పించే వ్యాపారవేత్తలను తయారు చేయాలని సూచించారు. ఇంటర్ విద్యను కాపాడాలని పోరాటం చేస్తున్న మధుసూదన్ రెడ్డిని గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని కవిత తెలిపారు. అయినప్పటికీ ఆయన ధైర్యంగా పోరాటం చేశారని, ఆయనతో కలిసి తాను ఉద్యమంలో పనిచేశానన్నారు. అందరికీ మంచి జరుగుతుందని గట్టిగా నమ్మితేనే తాను పోరాటం చేస్తానని, ప్రజలకు మంచి జరిగే విషయంలో గట్టిగా పోరాడతానని చెప్పారు. ముఖ్యమంత్రి ఒక సమావేశంలో అకస్మాత్తుగా ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ ప్రవేశాలు తీసుకోవద్దని చెబుతారని, రెండు రోజుల్లోనే ఇంటర్ అడ్మిషన్లు అంటూ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటనలు చేస్తుందని కవిత విమర్శించారు. గతంలో పిచ్చి పనులు చేసే పాలకుడిని తుగ్లక్ అనేవారని, ముఖ్యమంత్రి ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవికి ఒక డిగ్నిటీ ఉంటుందని, ఆ డిగ్నిటీని కాపాడాలని సూచించారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, సబ్జెక్ట్ నిపుణులతో చర్చించాలని కవిత అన్నారు. ఇంటర్ విద్యను తీసేయడం వల్ల ఆడపిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా ఆడపిల్లలే చదువుకు దూరమవుతున్నారని అన్నారు. బస్సు సౌకర్యం లేకపోయినా ఆడపిల్లలను చదువుకు దూరం చేసే పరిస్థితి ఉంటుందని, అందువల్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంతో పాటు విద్య విషయంలో ఆడపిల్లలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. విద్యా కమిషన్‌పై కూడా కవిత విమర్శలు చేశారు. ఆకునూరి మురళిని విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమించినప్పుడే తనకు అనుమానం వచ్చిందని, అయితే విద్యకు సంబంధించిన కమిషన్ కావడంతో గౌరవించామని తెలిపారు. ఆ కమిషన్ మూడేళ్లపాటు సమయం తీసుకుని మూడు సిఫారసులు చేసిందని విమర్శించారు. ఇంటర్మీడియట్ పాస్ శాతాన్ని 45 శాతానికి పెంచాలని సూచించడం సరికాదన్నారు. మొదటి సంవత్సరం పరీక్ష ఉండకూడదని చెప్పడం వల్ల విద్యార్థులకు అవసరమైన చెక్‌పాయింట్ లేకుండా పోతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఒకవైపు కమిషన్ నివేదికను చెత్తబుట్టలో వేస్తానని చెబుతారని, అలాంటప్పుడు కమిషన్ వేయడం ఎందుకని కవిత ప్రశ్నించారు. మూడేళ్లు సమయం వృథా చేసిన తర్వాత మళ్లీ కేకే కమిషన్ అంటున్నారని, ఆ కమిషన్ నివేదిక ఎప్పుడు ఇస్తుంది, దాన్ని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించాలని తాను కోరుకుంటున్నానని కవిత తెలిపారు. రాష్ట్రానికి ఏటా సుమారు రూ.2 లక్షల కోట్ల ఆదాయం వస్తున్న నేపథ్యంలో అందులో రూ.లక్ష కోట్లను విద్య, వైద్య రంగాలకు కేటాయించవచ్చన్నారు. ఉచిత విద్య, వైద్యం అందించడానికి రాజకీయ సంకల్పం అవసరమని పేర్కొన్నారు.

# నాణ్యతలో రాజీపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఆ రోజుల్లో తన పిలుపు మేరకు భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు**

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చేతులమీదుగా శనివారం పురస్కారాలు అందుకోనున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం తొలిసారిగా కొడంగల్ వేదికగా జరగనుంది. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ప్రభుత్వాసుపత్రి, అతిథి గృహం, బాలికల పాఠశాల, స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి.. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో సీఎం పర్యటిస్తారు. నకిరేకల్‌లో రూ.32కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తారు. నకిరేకల్ మండలం కడపర్తిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు, పబ్లిక్‌స్కూల్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజావికాస సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారు.

**నిధుల్లేవనే కారణంతో పనులు ఆగొద్దు: సీఎం**

మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల (ఎంఎన్‌కేఎల్‌ఐఎస్) ప్రాజెక్టు ఫేజ్–2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, ఫేజ్ 1, 2, 3 కలిపి సమాంతరంగా పనులు నిర్వహించాలని సూచించారు. నెల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని, నిధులు లేని కారణంగా పనులు ఆగిపోయాయనే మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. నిధులు ఎప్పటికప్పుడు విడుదలయ్యే విధంగా చూడాలని సీఎం ఆర్థిక శాఖ కార్యదర్శిని ఆదేశించారు. భూత్పూర్ రిజర్వాయర్ సామర్థ్యం పెంపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో 81 కిలోమీటర్ల రోడ్డు, సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు అభివృద్ధికి ప్రతిపాదించిన 4 వేల ఎకరాల భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అన్ని తండాలకు రహదారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## 22ఏ జాబితా నుంచి రైతుల భూములు తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలు, చింతలమానేపల్లిలో 8,878, బెజ్జూరులో 8,325, కాగజ్‌నగర్‌లో 6,690, సిర్పూర్ టిలో 4,406, పెంచికల్‌పేట్‌లో 2,950, దహెగాంలో 5,268 ఎకరాలు 22ఏ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14.50 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపించారు. రైతులను కబ్జాదారులుగా అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం పట్టా భూములను కూడా 22ఏ జాబితాలో చేర్చుతోందని విమర్శించారు. వందేళ్ల కిందటి రికార్డులను పరిశీలించి భూములను 22ఏలో చేర్చాలని ఆసిఫాబాద్ కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారని, దీనివెనుక ప్రభుత్వ నిర్ణయం ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు కూడా ఒకప్పుడు 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ, విషయం బయటకు వచ్చిన వెంటనే దాన్ని తొలగించారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇంటిని జాబితా నుంచి తొలగించినట్టే సిర్పూర్‌లోని రైతుల భూములను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి సెక్రటేరియట్, ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పేదల భూములను నిషేధిత జాబితాలో చేర్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటిలోగా రైతుల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, లేనిపక్షంలో కోవ లక్ష్మి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట వంటావార్పు చేపట్టి అక్కడే నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వెయ్యి కుంభకోణాలు, వెయ్యి కబ్జాలు, వెయ్యి అబద్ధాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. 33 నెలలుగా ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని, నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రతి అవ్వ, తాతకు రూ.66 వేల బకాయి పడిందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి పడిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఏడాదికి 2.60 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులు అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య 86 వేలకు పడిపోయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. రోడ్లు, వంతెనల పనులకు 15 శాతం కమీషన్ల భయంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం లేదని ఆరోపించారు. ఈ నియోజకవర్గంలో ఎన్ని కుట్రలు జరిగినా బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కోనేరు కోనప్ప, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఒక్కటయ్యారని, ఇక ఏ శక్తి ఎదురొచ్చినా తుఫాన్‌లో కొట్టుకుపోవాల్సిందేనని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. రైతులు దళారులను నమ్మి రూపాయి కూడా లంచం ఇవ్వవద్దని, వారి భూములు వారికి దక్కే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా పోరాడుతుందని భరోసా ఇచ్చారు.

## డేటా, ఏఐ రంగాలదే భవిష్యత్..

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీ కార్యకలాపాలు, వ్యాపార విస్తరణ ప్రణాళికలు, భవిష్యత్ లక్ష్యాలను కేటీఆర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారుతోందని, ముఖ్యంగా డేటా, డేటా సెంటర్లు, సర్వర్లు, ఏఐ, కంటెంట్ రంగాల్లో భారీ అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమ రంగాల పరంగా గత రెండు దశాబ్దాలుగా టెక్నాలజీ ప్రపంచాన్ని దగ్గరగా పరిశీలించిన అనుభవంతో చెబుతున్నానని, ఈ రంగాల్లో పనిచేస్తున్న వారికి అద్భుతమైన భవిష్యత్ ఉందన్నారు. తాను రెండు దశాబ్దాల క్రితం కార్పొరేట్ ప్రపంచంలో పనిచేశానని, అమెరికాలో విద్యాభ్యాసం చేసి కొంతకాలం అక్కడ ఉద్యోగం చేసిన అనుభవం ఉందని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ కాల మండలాల్లో పనిచేస్తూ, అనేక దేశాల ఖాతాదారులతో కలిసి పనిచేయడం ఎంతటి సవాలో తనకు తెలుసన్నారు. కాన్‌స్టర్ పేరుపై సరదాగా స్పందించిన కేటీఆర్, సంస్థ పేరు వెనుక ఉన్న 'కన్వర్జెన్స్ ఆఫ్ స్టోరేజ్' భావన తనకు ఆసక్తికరంగా అనిపించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కంటెంట్ వినియోగం, ఉత్పత్తి విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని నిల్వ చేయడం, నిర్వహించడం, ప్రపంచానికి చేరవేయడంలో కాన్‌స్టర్ వంటి సంస్థల పాత్ర కీలకమని చెప్పారు. సమాచారాన్ని పొందే విధానం నేటి తరంలో పూర్తిగా మారిపోయిందన్నారు. గతంలో వార్తాపత్రికలను పేజీ పేజీగా చదివే రోజులు ఉండేవని, ఇప్పుడు యువత మొబైల్ ఫోన్‌లో ఒక్కోసారి స్వైప్ చేస్తూ ప్రపంచాన్ని చూస్తోందని పేర్కొన్నారు. ప్రతి స్వైప్ వెనుక భారీ స్థాయిలో కంటెంట్ ఉత్పత్తి, నిల్వ, పంపిణీ జరుగుతోందని, ఈ డిజిటల్ విప్లవంతో డేటా, స్టోరేజ్ రంగాల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు.

**ప్రతిభ ఉన్న చోటికే కంపెనీలు వెళ్లాలి**

కాన్‌స్టర్ సొల్యూషన్స్ టైర్–2, టైర్–3 నగరాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆనందంగా ఉందని కేటీఆర్ అన్నారు. చిన్న పట్టణాలు, నగరాల నుంచి వచ్చే యువతలో అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఆకలి, పట్టుదల ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతిభావంతులైన యువతను ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు తీసుకురావడం కంటే కంపెనీలే వారి వద్దకు వెళ్లి అవకాశాలు కల్పించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టైర్–2 నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలనే లక్ష్యంతో అనేక ఐటీ హబ్‌లను నిర్మించామని కేటీఆర్ గుర్తు చేశారు. ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, సిద్ధిపేట, సూర్యాపేట, మహబూబ్‌నగర్, కరీంనగర్ వంటి నగరాల్లో ఐటీ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు వారి స్వస్థలాల్లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు.

**కోవిడ్ తర్వాత మారిన పని విధానం**

కోవిడ్ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా పని చేసే విధానాన్నే మార్చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చి ఒకే చోట కలిసి పనిచేస్తేనే పనులు జరుగుతాయని గతంలో భావించేవారని, అయితే కోవిడ్ తర్వాత ప్రపంచంలో ఎక్కడి నుంచైనా పనిచేసి సమర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చని నిరూపితమైందన్నారు. భౌగోళిక పరిమితులు ఇప్పుడు పెద్ద అడ్డంకులు కావని, ప్రతిభే ప్రధానమని చెప్పారు. టైర్–2, టైర్–3 నగరాలు, చిన్న పట్టణాలు, గ్రామాల్లోని ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పిస్తే సంస్థలు అద్భుతంగా ఎదగగలవన్నారు. కాన్‌స్టర్ సొల్యూషన్స్ ఉద్యోగుల సంఖ్యను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగడం అభినందనీయమని కేటీఆర్ అన్నారు. ఒక సంస్థ ఎదుగుదలకు అవకాశాలకు హద్దులు ఉండవని, ఊహాశక్తి, ఆశయం, అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యమే ఎదుగుదలను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. కాన్‌స్టర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు, నాయకత్వ బృందం, ఉద్యోగులందరికీ కేటీఆర్ అభినందనలు తెలిపారు. సంస్థ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# చరిత్ర సృష్టించిన ఇస్రో..

సూళ్లూరుపేట, సెప్టెంబరు 4 (వార్త వేదిక సూర్య):

రెండు వరుస వైఫల్యాల తర్వాత అద్భుత విజయంతో ఇస్రో చరిత్ర సృష్టించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి భూపరిశీలన ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చి సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్) నుంచి జీఎస్ఎల్వీ–ఎఫ్17 రాకెట్ ద్వారా చేపట్టిన ఈవోఎస్–05 ఉపగ్రహ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. గగనతలంలో గూఢచారిగా అభివర్ణిస్తున్న అత్యాధునిక ఉపగ్రహం తీసుకుని ఇస్రో 'నాటీ బాయ్' జీఎస్ఎల్వీ–ఎఫ్17 రాకెట్ శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఉపగ్రహాన్ని నిర్దేశిత సబ్–జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టింది. బుధవారం రాత్రి 11.25 గంటలకు ప్రారంభమైన 27.30 గంటల కౌంట్‌డౌన్ ముగియగానే నింగిలోకి దూసుకుపోయింది. రాకెట్ తన 3దశలను సునాయాసంగా పూర్తిచేసుకుని 2,367 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 18.45 నిమిషాల్లో కక్ష్యలో విడిచిపెట్టింది. మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రాకెట్ గమనాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ జీఎస్ఎల్వీ–ఎఫ్17 ప్రయోగం విజయవంతమైందని ప్రకటించారు. సహచర శాస్త్రవేత్తలను ఆలింగనం చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఇది సమష్టి విజయమని అన్నారు. ఇస్రో చరిత్రలో తొలిసారిగా జియో ప్లాట్‌ఫామ్‌పై ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చామన్నారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ. ఎత్తులోని జియోసింక్రనోస్ కక్ష్యలోకి భారత్ పంపిన తొలి భూపరిశీలన ఉపగ్రహం ఇదేనని చెప్పారు. కాగా, గతంలో ఎదురైన వైఫల్యాల తర్వాత లభించిన ఈ అద్భుత విజయం కచ్చితంగా ఇస్రో ఆత్మవిశ్వాసాన్ని పెంచనుంది.

**రక్షణ, విపత్తుల నిర్వహణలో గేమ్‌చేంజర్**

సరిహద్దుల్లో శత్రు దేశాలు సైనిక స్థావరాలను ఎంత రహస్యంగా దాచినప్పటికీ... వాటిని ఇట్టే పసిగట్టే సత్తా ఈవోఎస్–05 ఉపగ్రహానికి ఉంది. వరదలు, తుఫాన్లు, కార్చిచ్చులు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పాత చిత్రాలతో పోల్చుకునే పనిలేకుండా.. దాదాపు రియల్ టైమ్‌లో వాటి తీవ్రతను అంచనా వేయవచ్చు. పంటల ఆరోగ్యం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులు, ఖనిజ సంపద తదితర వివరాలను హైపవర్, మల్టీ స్పెక్ట్రల్స్ కెమెరాలు సులువుగా గుర్తిస్తాయి. ఈ ఉపగ్రహం బరువు 2,367 కిలోలు. జీఎస్ఎల్వీ–ఎఫ్17 సాధారణ సామర్థ్యం 2,250 కిలోలు. కానీ.. ఉపగ్రహం బరువు ఎక్కువగా ఉండడంతో దీన్ని ముందుగా సబ్–జీటీవో కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండించి ప్రొపల్షన్ వ్యవస్థ సాయంతో 31 వేల కి.మీ. నుంచి 36 వేల కి.మీ. ఎత్తులోని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి తీసుకెళ్తారు.

**గగన్‌యాన్ పనులు ముమ్మరం: ఇస్రో చైర్మన్**

ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత ప్రయోగాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిర్వహిస్తామని ఇస్రో చైర్మన్ వి నారాయణన్ స్పష్టం చేశారు. జీఎస్ఎల్వీ–ఎఫ్17 ప్రయోగం విజయం తర్వాత ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ఈ ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని చెప్పారు. ఈ విజయం చరిత్రాత్మకమైనదన్నారు. దాదాపు 8 నెలల తర్వాత ఇస్రోకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో షార్ నుంచి మరో 6 ప్రయోగాలు ఉంటాయన్నారు. అందులో గగన్‌యాన్ మానవ రహిత ప్రయోగం కూడా ఉంటుందన్నారు. ఇప్పటికే షార్‌లో మిషన్ గగన్‌యాన్‌కు సంబందించిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అక్టోబరులో నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం ఉంటుందన్నారు. షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణం కీలక దశలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ముత్తు చెళియన్, శాటిలైట్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, మిషన్ డైరెక్టర్ థామస్ కురియన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ రాజీవ్, శాస్త్రవేత్తలు ఎంఆర్ రాఘవేంద్ర, దినేశ్ కుమార్ సింగ్, పంకజ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

**దేశం గర్వించే క్షణం: ప్రధాని మోదీ**

భారత్ స్వదేశీయంగా తయారు చేసిన తొలి భూపరిశీలన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గర్వకారణమైన క్షణమని కొనియాడారు. 'ఇస్రో సాధించిన మరో అద్భుత విజయమిది. భారత అంతరిక్ష రంగ పనితీరు, ఆవిష్కరణలు, పెరుగుతున్న సామర్థ్యాలకు ఈ విజయం నిదర్శనం' అని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత అంతరిక్ష రంగం అసాధారణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూనే ఉందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఇస్రో విజయాన్ని కొనియాడారు.

## పేపర్ మిల్లుపై చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించలేదు. రూ.21.34 కోట్ల వరకు మీరు స్థానిక సంస్థలకు పన్నులు చెల్లించాల్సి ఉంది. రాజమండ్రి నగర కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్లు నుంచే వస్తోందని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. రాజమండ్రి నగరంలో మొత్తం 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే.. అందులో 35 మిలియన్ లీటర్లు మీరు ఉత్పత్తి చేస్తున్నారు. మీరు విడుదల చేస్తున్న వ్యర్థాల్లో పరిమితికి మించి కాలుష్య కారకాలు ఉన్నట్లు నిర్ధారణైంది. మీరు వ్యర్థాలు విడుదల చేసే లగూన్స్ దగ్గర సేకరించిన నమూనాలను పరీక్షించగా, లీటర్ నీటికి 36 మిల్లీ గ్రాముల బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ ఉంది. ఇది నిర్ణీత ప్రమాణాల కంటే 20 శాతం అధికం. ఫాస్ఫేట్ 5.3 మిల్లీగ్రాములు అంటే.. 6 శాతం అధికంగా ఉంది. సల్ఫైడ్స్ 3.4 మిల్లీ గ్రాములు ఉన్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలతో పోల్చితే ఇది 70 శాతం అధికం. దీంతో నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి జలచరాల మనుగడకు ఇబ్బంది కలుగుతోంది. గోదావరి నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోంది. దుర్గంధాలు వెదజల్లుతూ నీటి నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ, భవిష్యత్ మానవాళి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. భూగర్భ జలాలు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి పర్యటనలో నేను సూచనలు చేశాను. వాటిని కూడా మీరు పాటించలేదు' అని దుయ్యబట్టారు.

## మహిళలకు రక్షణ కరవు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లినట్లు తెలిపారు. మహమ్మద్ సనావుల్లా ఖాన్ అనే నిందితుడు అత్యంత పాశవికంగా ఈ దారుణానికి పాల్పడ్డాడని ఆరోపించారు. తండ్రి లేని నిరుపేద కుటుంబానికి ఆ యువతి సంపాదనే ఆధారమని, ప్రభుత్వం తక్షణమే రూ.కోటి ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి తల్లి లేదా సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

**బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి**

నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఇంట్లో లేని సమయంలో స్థానిక కాంగ్రెస్ మేయర్, ఆయన అనుచరులు రౌడీ మూకలతో కలిసి ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారని శిల్పారెడ్డి ఆరోపించారు. ఇంట్లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు వృద్ధురాలైన వర్షిత్‌రెడ్డి తల్లిపై భౌతిక దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. దాడికి సంబంధించిన సీసీటీవీ ఆధారాలు ఉన్నప్పటికీ, బాధితురాలు స్వయంగా ఫిర్యాదు చేసినా అధికార పార్టీకి చెందిన మేయర్ అనే కారణంతో పోలీసులు ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దుర్మార్గమని విమర్శించారు. దాడి అనంతరం తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన వర్షిత్‌రెడ్డి తల్లికి గుండెపోటు రావడంతో ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ మేయర్, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని గవర్నర్‌ను కోరినట్లు వెల్లడించారు.

**మహిళా వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలి**

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న మహిళా వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ బాలికల వసతి గృహాల్లోనూ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా ప్రతినిధి బృందం గవర్నర్‌ను కోరింది.

## బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి సీతక్క ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు లేరా అని ప్రశ్నించిన ఆమె.. తమ పార్టీలోకి వస్తే పవిత్రులు, పక్క పార్టీలోకి వెళ్తే అనైతికులా? ఇదేనా మీ రాజకీయ సంస్కారం? అని నిలదీశారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాయకులు ఎంతమంది ఉన్నారో ప్రజలకు తెలుసన్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం ఏ పార్టీ నుంచి ప్రారంభమైందో కేటీఆర్ గుర్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక రోడ్లపైకి వచ్చి నిరసనల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని సీతక్క విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

**4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల కడుపు నింపే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని సీతక్క తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఇళ్లు ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని చెప్పారు. ప్రతి అర్హుడైన పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఆలోచన కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్నవడ్లకు బోనస్ ఇచ్చి, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, అదే సన్నబియ్యాన్ని పేద కుటుంబాలకు పంపిణీ చేస్తోందన్నారు. పేదవాడు కడుపునిండా అన్నం తింటుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని, పేదల సంక్షేమం చూస్తే ఎందుకు ఈ అసహనం అని ప్రశ్నించారు. సామాన్య కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కరెంట్ బిల్లు చెల్లించకపోతే పేదల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన రోజులను ప్రజలు మర్చిపోలేదన్నారు.

**హామీలపై బీఆర్ఎస్‌ను నిలదీత**

దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, చేయకపోతే మెడ నరుక్కుంటానని చెప్పిన మాట ఏమైందని సీతక్క ప్రశ్నించారు. దళితులకు ఇచ్చిన హామీల సంగతేంటని నిలదీశారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత ఎరువులు ఇస్తామని చేసిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దళిత, గిరిజన కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు వెళ్లి, పల్లెల్లో తిరిగి చూస్తే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో, ప్రజా ప్రభుత్వ పాలనలో ఎంత లబ్ధి జరుగుతోందో ప్రజలకే స్పష్టంగా తెలుస్తుందని అన్నారు.



# రంగారెడ్డి





## కవిత, సీఐ రాజేందర్ గౌడ్‌కు గణేశ్ ఆగమన్ ఆహ్వానం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04(వార్త వేదిక సూర్య)

టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత, సీఐ రాజేందర్ గౌడ్‌కు మారుతీ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలసి సెప్టెంబర్ 06వ తేదిన జరగబోయే గణేష్ ఆగమన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్, శివ, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, ఆనందాస్ కరుణాకర్, మధు, శెట్టి సాయి కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల, శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్, ఆమంచ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంపై ఆగ్రహం

### జాతీయ చేనేత అధ్యక్షులు - డాక్టర్ చిక్క దేవదాసు

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 (వార్త వేదిక సూర్య)



తెలంగాణ ముద్దుబిడ్డగా పేరుగాంచిన ప్రముఖ నాయకురాలు కొండా సురేఖ ను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమెకు మద్దతుగా సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ..తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖది ప్రత్యేకమైన స్థానం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమె నిరంతరం పనిచేశారని, ప్రజలతో మమేకమై వారి సమస్యలపై పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకురాలిగా కొండా సురేఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. ఆమె రాజకీయ జీవితంలో ఎదురైన ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, మంద ఈశ్వర్, స్వర్గం బాబురావు, వల్లపు కృష్ణమూర్తి, మంద మురళి, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, తిరుమల రవి, కర్నాటి ఆనంద్ కుమార్, ఆమంచ రామకృష్ణ, తౌటం సతీష్, దిండిగల శ్రీకాంత్, శ్యామల శివకుమార్, ఆనందాస్ కరుణాకర్, మంద పాపయ్య, చింతకింది సాయికిరణ్, పులిశివ, వల్లపు మురళి, ఆమంచ మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి గ్రామీణ డాక్ సేవకుల ఆందోళన

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 4:



ఈనెల 7 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక నిరాహార దీక్షతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమం చేపడుతున్నట్లు భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ సర్కిల్ సెక్రెటరీ వినయ్ సుదీర్, సంగారెడ్డి డివిజన్ సెక్రెటరీ రాజేంద్రకుమార్, సంగారెడ్డి బి ఎం ఎస్ గ్రూప్ సి సెక్రెటరీ పరమేశ్వర్ సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉన్నతాధికారుల వేధింపులు, అక్రమ తొలగింపు, అసంబద్ధమైన టార్గెట్ల ఒత్తిడిని నిరసిస్తూ హైదరాబాదులోని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష తోపాటు దీనికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు సంగారెడ్డి డివిజన్ కార్యాలయంలో ఏఎస్పీ అధికారి వెంకన్న కు ఒక వినతి పత్రం సమర్పించినట్లు వారు పేర్కొన్నారు.గత రెండేళ్లు గా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన ఎలాంటి పరిష్కారం లభించలేదని వారు వాపోయారు.పైగా ఉద్యోగులపై మానసిక వేధింపులు రూల్ 19 దుర్వినియోగం చేస్తూ అకారణంగా సర్వీస్ నుండి తొలగించడం ఎక్కువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇవే కాకుండా మరో ఏడు డిమాండ్ల పైన పోరాడుతున్నామని వారు తెలిపారు.సెప్టెంబర్ 7 నుండి చేపట్టే ఆందోళన వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యానికి, తపాల సేవల అంతరాయానికి అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డివిజన్ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురువుగా మొదలై.. రాష్ట్రపతిగా ఎదిగిన మహనీయుడు

### - సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం.. విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :

దేశవ్యాప్తంగా ప్రతి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థలో గురువులను గౌరవంగా స్మరించుకునే రోజు. ఉపాధ్యాయ దినోత్సవం. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకునే ఈ ప్రత్యేక రోజుకు భారతదేశ చరిత్రలో ఒక మహోన్నత వ్యక్తి జీవితంతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆయనే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.గురువుగా తన జీవిత ప్రస్థానాన్ని ప్రారంభించి.. తత్వవేత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది.. దేశ ఉపరాష్ట్రపతిగా, అనంతరం భారత రాష్ట్రపతిగా అత్యున్నత పదవులను అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఒక విజయగాథ మాత్రమే కాదు.. ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆదర్శప్రాయమైన జీవన ప్రయాణం.

సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో జన్మించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన విద్యపై చిన్ననాటి నుంచే ఎంతో ఆసక్తి కనబరిచారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ చదువుపై ఉన్న పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు.

తత్వశాస్త్రాన్ని తన ప్రధాన అధ్యయన రంగంగా ఎంచుకున్న ఆయన భారతీయ తత్వచింతన, సంస్కృతి, ఆధ్యాత్మిక భావనలను లోతుగా అధ్యయనం చేశారు. తన పాండిత్యంతో భారతీయ తత్వశాస్త్రానికి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. రాధాకృష్ణన్ జీవితంలో ఉపాధ్యాయ వృత్తికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రముఖ విద్యాసంస్థల్లో అధ్యాపకుడిగా పనిచేసిన ఆయన విద్యార్థులకు కేవలం పుస్తకాల్లోని పాఠాలను బోధించలేదు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, ప్రశ్నించాలని, సమాజాన్ని అర్థం చేసుకోవాలని ప్రోత్సహించారు.ఆయనకు విద్య అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం కాదు. విద్య ద్వారా వ్యక్తిత్వ వికాసం జరగాలి.. మంచి ఆలోచనా విధానం పెరగాలి.. సమాజం పట్ల బాధ్యత ఏర్పడాలి.. మానవీయ విలువలు పెంపొందాలి అనేది ఆయన భావన. అందుకే ఆయన బోధనా విధానం విద్యార్థులపై చెరగని ముద్ర వేసింది. ఉపాధ్యాయుడు విద్యార్థికి మార్గదర్శకుడిగా, ఆలోచనలకు ప్రేరణగా, వ్యక్తిత్వ వికాసానికి ఆధారంగా ఉండాలని ఆయన జీవితం చాటిచెప్పింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్తగా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చారు. భారతీయ తత్వశాస్త్రంలోని గొప్పతనాన్ని పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేయడంలో ఆయన చేసిన కృషి విశేషమైనది.



భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, తత్వచింతనలో ఉన్న మానవీయ విలువలను ప్రపంచానికి వివరించారు. ఆయన రచనలు, ప్రసంగాలు అనేక దేశాల్లో భారతీయ తత్వశాస్త్రంపై ఆసక్తిని పెంచాయి.

విద్యా రంగంలో, తత్వశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు దేశం అత్యున్నత గౌరవాన్ని అందించింది. ప్రజా జీవితంలోకి వచ్చిన ఆయన భారతదేశ తొలి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు. 1962లో భారతదేశ రెండో రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు. 1962 నుంచి 1967 వరకు రాష్ట్రపతిగా దేశానికి సేవలం దించారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ప్పటికీ తన మూలాలను, తన గురుత్వ వృత్తిని ఎప్పటికీ మరచిపోలేదు.

అధికార పదవులు తన వ్యక్తిత్వాన్ని మార్చలేదని.. విద్య, జ్ఞానం, నైతిక విలువల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత జీవితాంతం కొనసా గిందని ఆయన జీవితం నిరూపించింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మది నమైన సెప్టెంబర్ 5ను ఆయన జయంతిగా కాకుండా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఆయనకు ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న అపారమైన గౌరవం ఉంది. తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవాలని కోరిన సందర్భంలో, తనను గౌరవించాలనుకుంటే ఆ రోజును ఉపాధ్యాయుల గౌరవార్థం జరుపుకోవాలని ఆయన సూచిం చినట్లు విస్తృతంగా గుర్తుచేసుకుం టారు. దీంతో సెప్టెంబర్ 5 దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఒక విద్యార్థి జీవితంలో గురువు పాత్ర ఎంతో గొప్పది. తల్లిదండ్రులు బిడ్డకు జన్మనిస్తే.. గురువు ఆ బిడ్డ భవిష్యత్తుకు రూపకల్పన చేస్తాడు.

విద్యార్థి ప్రతిభను గుర్తించడం.. తప్పులను సరిదిద్దడం.. కష్టాల్లో ధైర్యం చెప్పడం.. లక్ష్యాన్ని నిర్దేశించడం.. విజయం సాధించే వరకు ప్రోత్సహించడం.. ఇవన్నీ ఉపాధ్యాయుడి బాధ్యతల్లో భాగమే. ఓటమిని ఎదుర్కొన్న విద్యార్థికి "మళ్లీ ప్రయత్నించు" అని చెప్పే గురువు.. జీవితంలో గొప్ప విజయానికి తొలి అడుగు వేయిస్తాడు. చదువులో వెనుకబడిన విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే గురువు.. ఆ విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి తీసుకెళ్లగలడు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోంది. విద్యార్థుల చేతుల్లో పుస్తకాలతో పాటు సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచంలోని సమాచారం క్షణాల్లో తెలుసుకునే అవకాశం ఉంది.

అయితే సమాచారం అందుబాటులో ఉండటం మాత్రమే విద్య కాదు. ఏది మంచిది? ఏది చెడు? ఏ సమాచారాన్ని స్వీకరించాలి? సమాజానికి ఎలా ఉపయోగపడాలి? జీవితంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలి? అనే విషయాలను నేర్పించేది గురువు.

అందుకే సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. ఉపాధ్యాయుడి అవసరం, ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులు. వారిలో కొందరు వైద్యులవుతారు.. కొందరు శాస్త్రవేత్తలవుతారు.. మరికొందరు ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులుగా ఎదుగుతారు.

అలాంటి భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. కాబట్టి తరగతి గది కేవలం పాఠాలు చెప్పే స్థలం కాదు.. రేపటి సమాజాన్ని నిర్మించే వేదిక. విద్యార్థులకు జ్ఞానంతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, మానవత్వం, దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ వంటి విలువలను నేర్పించడం ద్వారా ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాణానికి బాటలు వేస్తున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రతి విద్యార్థికి ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది.పరిస్థితులు ఎలా ఉన్నా చదువుపై ఆసక్తి ఉంటే ముందుకు వెళ్లవచ్చు..అవకాశాలు తక్కువగా ఉన్నా కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను చేరు కోవచ్చు. జ్ఞానం సంపాదిస్తే వ్యక్తిగతంగా ఎదగడమే కాదు.. సమాజానికి సేవ చేయవచ్చు.గురువుగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం దేశ రాష్ట్రపతి స్థాయికి చేరడం వెనుక విద్య, కృషి, జ్ఞానం, పట్టుదల ఉన్నాయి.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించడం ఒక సంప్రదాయం. కానీ గురువుకు నిజమైన గౌరవం కేవలం పూలమాలలు వేయడం, శుభాకాంక్షలు చెప్పడంతో పూర్తికాదు. వారు నేర్పిన మంచి మాటలను జీవితంలో ఆచరించడం.. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగడం.. అదే గురువులకు ఇచ్చే గొప్ప గౌరవం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహోన్నత విద్యావేత్తల స్ఫూర్తితో నేటి ఉపాధ్యాయులు విద్యార్థులను జ్ఞానవంతులుగా మాత్రమే కాకుండా.. బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాలి. విద్యార్థులు కూడా తమ గురువుల కృషిని గుర్తించి, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలి. జ్ఞానాన్ని పంచే ప్రతి గురువుకు వందనం.. జీవితానికి దిశ చూపే ప్రతి ఉపాధ్యాయుడికి అభివందనం.. ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

## కాంగ్రెస్ హామీల వైఫల్యంపై బీఆర్ఎస్ వంటా వార్పు



### - వెయ్యి రోజుల్లో ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదు: తాగూర్ జీవన్ సింగ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోల్డెన్ ప్యాలెస్, గుడిమల్కాపూర్ డివిజన్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి తాగూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వెయ్యి రోజుల పాలన పూర్తయినా ఇచ్చిన హామీల్లో ఒక్కదానిని కూడా పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శించా రు.హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని జీవన్ సింగ్ అన్నారు. హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో భూములను నిషేధిత జాబితాలో చేర్చడం, సంబంధిత భూ సమస్యలతో బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించిన జీవన్ సింగ్.. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు.వంటా వార్పు కార్యక్రమంలో ఆదిత్య యాదవ్, రాములు, అంబటి శ్రీనివాస్, రంగారెడ్డి, సత్యనారాయణ గౌడ్, బంటి యాదవ్, తిరుమలేష్, బిరాదర్ చంద్రశేఖర్, కార్మిక సంఘం రామారావు, నరసింహ చారి, శ్రీకాంత్, సాగర్, రాకేష్, బిరాదర్ శ్రీనివాస్, సోమాచారి, నరేష్, ముత్యాల భాస్కర్, దుర్గారాజ్, జగదీష్ యాదవ్, కృష్ణ దాస్, కార్తీక్, పట్లూరి రఘు, జగ్జీవన్, మైనారిటీ సెల్ కన్వీనర్ సుమేర్, తిరుపతి, మహిళా విభాగం సీనియర్ నాయకులు, యువకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### నూతన అధ్యక్షులు - రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి)

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 (వార్త వేదిక సూర్య)



శ్రీ వెంకటేశ్వర కాలనీలో సెప్టెంబర్ 4న జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ప్రధాన కార్యదర్శిగా సిగనబోయిన మల్లేశం యాదవ్, కోశాధికారిగా రామసాని సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత, భద్రత, మౌలిక సదుపాయాల కల్పన కోసం అందరూ ఐక్యంగా సహకరించాలని కోరారు. నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన ముఖ్య అతిథులు సామ తిరుమల్ రెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మన ఐక్యతే మన కాలనీ అభివృద్ధికి బలం" అంటూ నూతన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారి అనికేత్ సందడి

### శ్రీకృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్న 6.5 ఏళ్ల బాలుడు

సికింద్రాబాద్ సెప్టెంబర్ 04(వార్త వేదిక సూర్య)



కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలోని తన నివాసంలో చిన్నారి పి.అనికేత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కేవలం 6.5 సంవత్సరాల వయసున్న అనికేత్, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించి అందరినీ ఆకట్టుకున్నాడు.శ్రీకృష్ణుడి వేషధారణలో బైక్‌పై సందడి చేస్తూ 'కలియుగ కృష్ణుడు'గా దర్శనమిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అనంతరం ఉయ్యాలలో విహరిస్తూ చిన్నారి చేసిన సందడి కుటుంబ సభ్యులు, స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా అనికేత్ చేసిన ఈ ప్రత్యేక ప్రదర్శనతో ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.చిన్నారి కృష్ణుడి వేషధారణను చూసిన కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందిస్తూ ఆశీర్వదించారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్‌లోని ఇస్కాన్ దేవాలయం లో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సకల శుభాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కొమరన్న, బొక్క బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న అమరేందర్ రెడ్డి, విజయ్, జిత్తు సింగ్, జయానాథ్ రెడ్డి, రాజు పైలాన్, శశికాంత్ శర్మ, విజయ రాథోడ్, లకన్, బాలకృష్ణ, కిట్టు, సాయికుమార్, వెంకటరెడ్డి, మసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు, యువకులు, ఇస్కాన్ దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు

### - నంది ముసలాయిగూడ మారుతి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాల మార్పు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



నంది ముసలాయిగూడ మారుతి నగర్ కాలనీలో గత కొంతకాలంగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. బీజేపీ నాయకుల విజ్ఞప్తిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ స్తంభాలను మార్చడం సంతోషకరమన్నారు. కొత్త స్తంభాల ఏర్పాటు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజల సమస్యపై స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ సత్యనారాయణ గౌడ్‌తో పాటు ఉన్నతాధికారులకు నారగూడెం మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబాధ విజయ్ కుమార్, గొరిగె రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాట్ల పరిశీలన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం సమీపంలోని జీఎంఆర్ అరేనాలో సెప్టెంబర్ 6న నిర్వహించనున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. వేదిక, అతిథుల సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బుక్క వేణు గోపాల్ బృందం పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించింది.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 108
శనివారం
05 సెప్టెంబర్ 2026



## పారదర్శక ఎన్నికల ప్రక్రియ కోసం నిరంతర కృషి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04(వార్త వేదిక సూర్య)

పారదర్శక ఎన్నికల ప్రక్రియ కోసం నిరంతర కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ 2026 రెండో దశ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి ఆయనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..స్థానిక ప్రజలతో సమన్వయం చేస్తూ, అవసరమైన పత్రాల సేకరణలో వారికి సహాయ సహకారాలు అందించారు. అలాగే హియరింగ్‌కు సంబంధించిన ఫారాలను సక్రమంగా నింపి సమర్పించే విషయంలో ప్రజలకు మార్గదర్శనం చేశారు. సేకరించిన హియరింగ్ ఫారాలను నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్‌లో సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ చర్య ద్వారా ఓటరు జాబితా సవరణ, ధృవీకరణ ప్రక్రియ సజావుగా మరియు సమర్థవంతంగా కొనసాగేందుకు తమ వంతు సహకారం అందించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి స్వరం ఎన్నికల ప్రక్రియలో ప్రతిబింబించేలా చూడడంతో పాటు, వారి ఓటరు వివరాలు సక్రమంగా ధృవీకరించబడేలా నిరంతరం కృషి చేస్తామని మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎఆర్ఈఓ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని మహిళ మృతి..

### న్యాయం కోసం సాగర సంఘం ఆందోళన

### బాధిత కుటుంబానికి అండగా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు

### పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల ఆరోపణలు

మహేశ్వరం సెప్టెంబర్ 4 వార్త వేదిక సూర్య





మహేశ్వరం నియోజవర్గం లో మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ బస్సు ఢీకోని తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన విషాదం నింపింది. నిరుపేద కుటుంబానికి చెందిన వాణి సాగర భాగ్యాలత (వాణి) మృతి చెందడంతో ఆమె ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయారు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఖానాపూర్‌కు చెందిన భాగ్యాలత (వాణి) భర్త సురేందర్ సాగర. ఇంజాపూర్--ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నివాసం ఉంటున్న భాగ్యాలత గురువారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో హస్తినాపురం చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్‌కు చెందిన బస్సు ఢీకొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను కామినేని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. పరిస్థితి విషమించడంతో రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు.భాగ్యాలత మృతితో ఆమె ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయారు. కుటుంబం ఆర్థికంగా నిరుపేద పరిస్థితుల్లో ఉండటంతో ప్రభుత్వం, సంబంధిత పాఠశాల యాజమాన్యం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల వద్ద ధర్నాకు పిలుపు

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ రాచులూరు గేట్--లేమూర్ రోడ్డులోని మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సాగర సంఘం నాయకులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని సాగర సంఘం, గ్రామ సంఘాల నాయకులు, బంధువులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ధర్నా నిర్వహించారు.

పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల ఆరోపణలు

ఈ ఘటనలో బాధిత కుటుంబానికి మద్దతుగా స్థానిక ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నిలిచారు. ఇదిలా ఉండగా, మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి మద్దతుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబానికి తగిన న్యాయం, ఆర్థిక సహాయం అందించాలని సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పోలీసుల వైఖరి, పాఠశాల యాజమాన్యంపై వచ్చిన ఆరోపణలపై అధికారికంగా స్పందన రావాల్సి ఉంది.

# నేరం ఎంత చాకచక్యంగా చేసినా.. చట్టం నుంచి తప్పించుకోలేరు!

### - మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల దూకుడు.. వరుస కేసుల ఛేదనతో నేరగాళ్లకు చెక్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



నేరం చేసి ఎక్కడ దాక్కున్నా.. ఎంత దూరం పారిపోయినా.. పోలీసుల నిఘా నుంచి తప్పించు కోవడం సాధ్యం కాదని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మరోసారి నిరూపించారు. హత్యతో పాటు భారీ నగదు చోరీ కేసులను వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడం ద్వారా తమ దర్యాప్తు సామర్థ్యాన్ని చాటుకున్నారు.సెప్టెంబర్ 2న జరిగిన హత్య కేసులో మొహమ్మద్ జావేద్, మొహమ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరిఫ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. కక్షలనేపథ్యంలో రవూఫ్‌ను అడ్డగించి, పెప్పర్ స్ప్రే చేసి కత్తులతో దాడికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.ఘటన అనంతరం కర్ణాటక వైపు పారిపోయేందుకు ప్రయ త్నించిన నిందితులను ఆరాంఘర్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మృతుడి మొబైల్ ఫోన్‌తో పాటు ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జావేద్‌పై సుమారు 180 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు హర్ష్ బేకర్స్‌లో లాకర్‌ను పగులగొట్టి నగదు చోరీ చేసిన కేసులో అనిల్ నాగరోవ్ కాంబ్లేను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ.24.49 లక్షల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నేరం చేసిన వారు ఎవరైనా, ఎంతటి నేపథ్యం ఉన్నా చట్టం నుంచి తప్పించు కోలేరనే సందేశాన్ని ఈ కేసుల ఛేదన స్పష్టం చేస్తోంది. నేరాలను అరికట్టడంలో పోలీసుల అప్రమత్తత, ప్రజల సహకారం కీలకమని అధికారులు సూచిస్తున్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ జోష్..

### 1000 రోజుల ప్రజా పాలన వేడుకలు

### సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం: వట్టేలా మల్లేష్ యాదవ్





మహేశ్వరం, సెప్టెంబర్ 04: వార్త వేదిక సూర్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మన్సన్ పల్లి చౌరస్తా నుండి మహేశ్వరంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టేలా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు 1000 రోజులు ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా విజయ వారోత్సవాలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కూడా ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు , రాజీవ్ ఆరోగ్యశ్రీ , చేయూత పెన్షన్లు, రైతు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ యువ వికాసం, మహిళా సంఘాలకు మద్దతు లాంటి పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నదని అన్నారు. బిఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో రేషన్ కార్డ్స్, డబుల్ బెడ్రూం, రైతు రుణమాఫీ, దళితుడే సీఎం , ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, దళిత బంధు, రైతు బంధు, కాళేశ్వరం పథకాల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి ప్రజాధనాన్ని కోట్లకు, కోట్లకు స్వాహా చేశారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే , ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు చేస్తున్న వంటవార్పు కార్యక్రమం అదొక బోగస్ కార్యక్రమం అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, తప్పుడు ప్రచారాలు మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం 1000 రోజుల ప్రజాపాలన విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి జనరల్ సెక్రటరీ నందిగామ నర్సింహా, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహేశ్వరం సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మరియు చిన్నతుప్ర సర్పంచ్ రాజు గొల్లురి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాకి ఈశ్వర్, ఏర్పుల శ్రీశైలం, పాండు నాయక్, మోహన్ నాయక్,పుట్లగారి చందు, బుదుగు రాఘవేందర్, కుమార్ యాదవ్, ఎర్ర యాదగిరి, ఏర్పుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం





### - మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లలో బీఆర్ఎస్ నాయకుల పర్యటన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని గత ప్రభుత్వ హయాంలో సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పలు ప్రతిష్టాత్మక పథకాలు ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్నాయా? లేదా? అనే అంశంపై భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు శు క్రవారం మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పర్యటించారు. గత ప్రభుత్వంలో ఆసరా పింఛన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.3,016 చొప్పున పింఛన్లు అందించామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహానికి రూ.1,00,116 ఆర్థిక సాయం, దళిత బంధు ద్వారా అర్హులైన దళిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఉచిత గ్రాంటు అందించామని పేర్కొన్నారు. అదేవిధంగా బీసీ బంధు ద్వారా వెనుకబడిన వర్గాల కులవృత్తుల అభివృద్ధికి ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన మహిళలకు కేసీఆర్ కిట్, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యలక్ష్మి ద్వారా పోషకాహారం, గర్భిణుల్లో రక్తహీనత నివారణకు పోషకాహార కిట్ల పంపిణీ, రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టామని నాయకులు వివరించారు. ప్రస్తుతం మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ల పరిధిలోని పాషా కాలనీ, గోల్కొండ కోహినూర్ కాలనీ, బాపు హిల్స్, శివాజీనగర్, మణికొండ క్వార్టర్స్ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రజలను కలిసి వివరాలు సేకరించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పర్యటన సందర్భంగా పలువురు పారిశుధ్య కార్మికులను కలవగా, జీతాలు సకాలంలో అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. కొంతమందికి ఒక నెల, మరికొందరికి రెండు, మూడు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని కార్మికులు తమ సమస్యలను వివరించారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు.

## తెలంగాణ విమోచన జైత్రయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

### బీజేపీ సీనియర్ నేత చెరుకుపల్లి వెంకటరెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 04 వార్త వేదిక సూర్య



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ చారిత్రాత్మక గణేష్ చౌక్ నుండి చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వరకు జరగనున్న తెలంగాణ విమోచన జైత్రయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు, బడంగ్ పేట మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఆదివారం జరగబోయే ఈ చారిత్రాత్మక ర్యాలీకి బీజేపీ, బీజేవైఎం, బజరంగ్ దళ్, ఏబీవీపీ తో పాటు బీజేపీ అనుబంధ అన్ని మోర్చాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, అన్ని రంగాల యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.మన స్వయం ప్రతిపత్తిని, సంస్కృతిని ఘనంగా చాటుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.






## శంషాబాద్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### - పలు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.. చిన్నారుల కృష్ణవేషధారణ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ జోన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ తదితర వేషధారణలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడి బాల్య ఘట్టాలను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుండలో వెన్న తయారు చేయడం, చిన్నారి కృష్ణుడు వెన్నను దొంగిలించి తినడం, అనంతరం తల్లి యశోద పట్టుకుని మందలించడం వంటి సన్ని వేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు పాఠశాలల్లో సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలతో పాఠశాలలకు రావడం అందరినీ ఆకట్టుకుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలోని బ్రాహ్మణవాడలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా డోలోత్సవ పూజ నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి తెలిపారు. జన్మాష్టమి సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముందు ప్రత్యేకంగా ముగ్గులు వేసి, వాటి మధ్యలో చిన్నారి శ్రీకృష్ణుడి పాదముద్రలను ఏర్పాటు చేశారు. భగవంతుడు శ్రీకృష్ణుడు తమ ఇంటిలోకి చిన్నారి పాదాలతో నడుచుకుంటూ రావాలని కోరుకుంటూ ఈ సంప్రదాయాన్ని పాటించారు. దీంతో శంషాబాద్ పరిధిలోని పలు ఇళ్ల ముందు కృష్ణుడి పాదముద్రలతో కూడిన ముగ్గులు కనిపిస్తూ పండుగ శోభను సంతరించుకున్నాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకలతో పాఠశాలలు, దేవాలయాలు, ఇళ్ల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి

## గోశాల శివ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్వతాల రాజేందర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని షండీరరగంజ్ గోశాల శివ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందుగా గోశాలలోని ఆవులకు ఆహారం అందించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక అభిషేకం, అలంకరణ, హారతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి మహా ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సద్భావన మరింతగా పెంపొందాలని పర్వతాల రాజేందర్ ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమంతో పాటు దేవాలయాల అభివృద్ధికి భవిష్యత్తులోనూ తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల నిరసన.. సినీ ఫక్కీలో పోలీసుల చేసింగ్

బాలానగర్, సెప్టెంబర్ 04 (వార్త వేదిక సూర్య) :



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ కు వస్తున్నాడని తెలుసుకున్న బాలానగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలను బాలానగర్ పోలీసులు తీవ్రంగా అడ్డుకున్నారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ లో కాంగ్రెస్ నేతలు పెద్దమొత్తంలో గుమిగూడారని విషయం తెలుసుకున్న బాలానగర్ సీఐ ప్రశాంత్ సిబ్బందితో కలిసి టిఫిన్ సెంటర్ కు చేరుకుని కాంగ్రెస్ నేతలపై నిఘా పెట్టారు. రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వస్తున్నడని సమాచారం అందడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్కసారిగా బయటకు వచ్చారు. అడ్డుకోబోయిన సిఐ ప్రశాంత్ ను నుక్కుంటూ వెళ్ళిపోయారు. పులి శివ కుమార్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ తదితర కాంగ్రెస్ నేతలు రోడ్డు మీదకు పరిగెత్తారు. వీళ్లను చూసి సిఐ ప్రశాంత్ సైతం రోడ్డు మీద పరిగెత్తుకుంటూ కాంగ్రెస్ నేతలను చెస్ చేశాడు. పరుగో పరుగో అంటూ నేతల వెనుక పోలీసులు పరుగెత్తారు. చివరకు కాంగ్రెస్ నేతలను పీజేఆర్ విగ్రహం వద్ద పట్టుకున్నారు. నేతలు ఎంతకు ససేమిరా అంటూ భీష్మించుకుని మళ్ళీ పరుగెత్తె ప్రయత్నం చేశారు. సుమారు పదిహేను నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. చివరకు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

# నాగర్‌కర్నూల్



## మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

గట్టుప్పల.సెప్టెంబర్4.వార్త వేదిక సూర్య:
మండలం లోని అంతంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నక్క అంజయ్య తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చండూరు మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు, అంతంపేట ఉపసర్పంచ్ శారదా జబ్బర్ లాల్ ఐదవ వార్డు సభ్యులు రాణి రవి నాయక్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదగోని నరసింహ, భీమనపల్లి మల్లేష్, దండిగ శంకర్, నర్సింగ్ కృష్ణయ్య, అనిమల్ల గిరి, గూడెపూ నరసింహ, కట్ట కృష్ణయ్య, కట్ట యాదయ్య, గూడపూ ఎంకులు తదితరులు పాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డి పాలన రాష్టానికి అరిష్టం: కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, సెప్టెంబర్ 4 (వార్తా వేదిక సూర్య):



రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన కొనసాగడం రాష్ట్రానికి అరిష్టమని టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం చండూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై నిర్వహించిన టీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మునుగోడులో గోపాల్‌రెడ్డి ఉండటం నూటికి నూరు శాతం అరిష్టమని అన్నారు. శనిని తీసుకొచ్చి నెత్తిన పెట్టుకున్నట్లుగా పరిస్థితి ఉందన్నారు. రైతుల వద్ద సమస్యలపై ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 4 (వార్తా వేదిక సూర్య )



అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు. శనివారం (5.9.2026) రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి నకిరే కల్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ , భద్రతాధికారులు, జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పర్యటించనున్న ప్రదేశాలు,హెలిప్యాడ్, తదితర స్థలాలను,పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నూతన ప్రాంతీయ వైద్యశాలలోని సమావేశ మందిరంలో భద్రతాధికారులతో కలిసి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ముందుగా భద్రత అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోతుపాట్లు లేకుండా చూసుకోవాలని, ఏర్పాట్లన్నిీ. శుక్రవారం రాత్రిలోగా పూర్తి చేయాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేయనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన వివరాలను వెంటనే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖల ద్వారా ముఖ్యమంత్రి పర్యటన విధులకు కేటాయించిన ఉద్యోగుల వివరాలతో కూడిన జాబితాను ఫోన్ నెంబర్లతో సహా సమర్పించాలన్నారు. అలాగే పబ్లిక్ మీటింగ్, డయాస్, శానిటేషన్ రోడ్డుపై గుంతలు పూడ్చడం,తదితర పనులన్నీ పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ.. వివిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి దిగినది మొదలుకొని కార్యక్రమాలన్ని ముగించుకుని తిరిగి వెళ్లిపోయే వరకు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాంతీయ వైద్యశాల, పబ్లిక్ మీటింగ్, ఇతర అన్ని ప్రదేశాలలో పోలీస్ ద్వారా జారీ చేయబడిన పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాన్వాయ్,పోలీస్ భద్రత, అంబులెన్స్, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ముందుగా వి వి ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి పనులు పూర్తవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు . ప్రాంతీయ వైద్యశాలలో వైద్యశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం రాజీవ్ గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడమే కాకుండా, వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల ఏర్పాటు,అలాగే బారికేడింగ్ ,ఇతర ఏర్పాట్లపై తగు సూచనలను జారీ చేశారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, డీఎస్పీ లు శివరాంరెడ్డి, శ్రీనివాసరావు, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్ ,ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, అన్ని శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# కిస్మత్‌పూర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- ఉట్టి కొట్టి వేడుకలను ప్రారంభించిన శివ రామకృష్ణ దేవాలయ కమిటీ**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :
కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌లో శివ రామకృష్ణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో దేవాలయ ప్రాంగణం సందడిగా మారింది. శ్రీకృష్ణుని బాల్య లీలలను గుర్తు చేసేలా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను వీక్షించారు.

ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కర్రసాము ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ సిరి కూచిపూడి నాట్య బృందం కళా ప్రదర్శనలు, ద్వార ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన కర్రసాము ప్రదర్శనలు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి. చిన్నారుల ప్రతిభను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా శివ రామకృష్ణ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కనకమామిడి స్వామి గౌడ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించవచ్చన్నారు. చిన్నారులను సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారిలో మన సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. వేడుకల విజయవంతానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్, శ్రీ సిరి కూచిపూడి నాట్య బృందం, ద్వార ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పవన్ సాయి, గ్రామ ప్రజలు, భక్తులు, యువత, మహిళలు, చిన్నారులకు దేవాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కిస్మత్‌పూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, కిస్మత్‌పూర్ మాజీ సర్పంచ్ సదానంద్, మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్, పవన్ సాయి, సంతోష్ గౌడ్, గిరి గౌడ్, నర్సింగ్ రావు, గణేష్, స్వామి, మల్లేశ్ యాదవ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- భజన చేస్తూ ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు**

సంగారెడ్డి,వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 4 :
సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద గల రామ్ నగర్ రామ్ మందిర్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని రామ్ మందిర్ పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ మందిర్ ఆవరణలోని శ్రీకృష్ణుడి ఆలయంలో విగ్రహాన్ని ఊయలలో ఉంచి నిర్వహించిన డోలారోహణం కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రామ్ మందిర్ పురవీధుల్లో భజనలు, కోలాటాలతో 12 ఉట్టి కుండలతో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సందడి నడుమ సాగిన



ఈ ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ కమాన్ వద్ద సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా ఉట్టి కొట్టి భక్తులను ఉత్సాహపరిచారు.ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో రామ్ మందిర్ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ఆకట్టుకున్న చిన్నారుల శ్రీ కృష్ణుడి వేషధారణలు

గట్టుప్పల.సెప్టెంబర్ 4.వార్త వేదిక సూర్య:
గట్టుప్పల మండల కేంద్రం లోని కృష్ణాష్టమీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో వరలక్ష్మి వ్రత వేడుకల అనంతరం విద్యార్థులు గోపిక శ్రీ కృష్ణుని వేషధారణ లో పాల్గొన్నారు అలాగే శివాలయం దేవస్థానం లో ప్రత్యేక పూజల అనంతరం ఉట్టిని కొట్టి కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు గోపిక శ్రీకృష్ణుడి చిన్నారుల విద్యార్థుల వేషధారణలతో ఆకట్టుకున్నారు.

## వెల్మకన్నె గ్రామంలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు

గట్టుప్పల్.సెప్టెంబర్ 4:వార్త వేదిక సూర్య:



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఆధ్వర్యంలో.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

కృష్ణాష్టమి సందర్భంగా గ్రామంలో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. యాదవ సంఘం బృందం.ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టడం జరిగింది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్ వార్డ్ మెంబర్లు మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య.కో ఆప్షన్ నెంబర్. రావుల ఐలయ్య. దేందే బీరప్ప. మాజీ ఉపసర్పంచ్. భీమనపల్లి సైదులు. అంగన్వాడి చైర్మన్. తురవెల్లి.గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు

# కాంగ్రెస్ దగా పాలనకు "వంటా వార్పు"తో సెగ పుట్టించిన బీఆర్ఎస్ శ్రేణులు

**-మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**-ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను రానున్న ఎన్నికల్లో మహిళలు బొంద పెట్టడం ఖాయం**

**-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ సెప్టెంబర్ 4 ( వార్తా వేదిక సూర్య ):-
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద "వంటా వార్పు" కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని, మహిళలకు స్కూటీలు ఇస్తామని చెప్పి పట్టించుకోలేదని, కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని ఆయన అన్నారు. మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి



హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధి చెబుతారని, ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మహిళలు బొంద పెట్టడం ఖాయమని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ వడితే రమేష్ నాయక్ నేనావత్ కిషన్ నాయక్ కొండమల్లేపల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నాయక్ లింగారెడ్డి దేవరకొండ మండల పార్టీ మాజీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి దేవరకొండ పిఎసిఎస్ చైర్మన్ పల్ల ప్రవీణ్ రెడ్డి దేవరకొండ మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ బి ఆర్ ఎస్ వి యువజన రాష్ట్ర నాయకులు రాజు దేవరకొండ నియోజకవర్గం యువజన అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ చందంపేట మాజీ మండల అధ్యక్షులు లక్పతి నాయక్ నేరేడు గుమ్ము మండలం మాజీ ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీంద్ర నాయక్ చెన్నా నాయక్ పేర్వాల మాజీ సర్పంచ్ జన్య నాయక్ మాజీ ఎంపిటిసి వెంకటయ్య గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ లింగం యాదవ్ ఉమ్మడి పెద్ద అడిసర్లపల్లి మండల మాజీ అధ్యక్షులు వల్లపు రెడ్డి మునగాల అంజిరెడ్డి రాటినేని వెంకటేశ్వరరావు వద్దిపట్ల సర్పంచ్ శ్రీనివాస్ గణపురం మాజీ సర్పంచ్ పరమేష్ గుడిపల్లి సర్పంచ్ కుంద్రి రాజశేఖర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన విఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళ నాయకురాలు నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా కేతాపగ గోపాల్

సెప్టెంబర్ 04వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా కేతాపగ గోపాల్ ఎన్నికైన సందర్భంగా పెద్దమారూర్ గ్రామ జాంబవ యూత్ కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కేతాపగ గోపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎమ్మార్పీఎస్ ఆశయాలు మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాంబవ యూత్ సభ్యులు వంగూరు సురేష్,పాలమూరు యూనివర్సిటీ పవన్ కుమార్, నవీన్ కుమార్, సురేష్, నరేష్, అడ్వకేట్ గోపాల్, శ్యాంసుందర్, మహేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రైస్ మిల్లర్లపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలి

**జిల్లా రైస్ మిల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు అనంత ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటున్న రైస్ మిల్లర్లను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం సరికాదని హెచ్చరించారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ప్రభుత్వం సహకారం అందించాలని వారు కోరారు. గతంలో అమలైన విధానాల కారణంగా మిల్లర్లు నష్టాలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నుంచి సహకారం అందకపోగా దాడుల పేరుతో కేసులు నమోదు చేయడం సరికాదని హెచ్చరించారు. తప్పు చేసినా మిల్లర్లను శిక్షించడంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఒకరిద్దరూ చేసిన తప్పులను బూచిగా చూయించి మిల్లర్లనందరిని ఆవేదన గురి చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం మిల్లర్ల నిర్ణయాలను కూడా పరిగణములోకీ తీసుకోవాలని కోరారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం పరిగణంలోకి తీసుకొని మిల్లర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు . నేడు తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం



.అమలు కావడానికి కారణం మిల్లర్లల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు రైతులు పండించిన ప్రతి గింజ , తడిసిన ధాన్యంతో సహా మిల్లర్లు కొనుగోలు చేయడం జరిగిందని , అలా కొనుగోలు చేయడం ద్వారా మిల్లర్లు ఎంతగానో నష్టపోయారని ఆ విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు . ఇప్పటికైనా ప్రభుత్వం మిల్లర్లపై పై జరుగుతున్న దాడులను ఆపకపోతే రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో రాస్తారోకు నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బిల్లా కంటి రవికుమార్ సెక్రెటరీ, రా రైస్ మిల్ ప్రెసిడెంట్ ఆకుతోట నవీన్ కుమార్, ఎక్స్ ప్రెసిడెంట్ హకీమ్ రాజేష్, కల్వకుర్తి ప్రెసిడెంట్ బాలకృష్ణ, వేణుగోపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ ను కలిసి హర్షం వ్యక్తం చేసిన కొంగరి రామకృష్ణ

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డిపో మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ గతంలో యాదిరెడ్డి పల్లి గ్రామం నుంచి ఇంద్రకల్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వలన చాల మంది విద్యార్థులు ఇబ్బంది పడుకుంటూ పాఠశాలకు వచ్చేవారు.ఈ సమస్య కోసం గతంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ కు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించినందుకు బిఎస్ఎఫ్ ఆద్వర్యంలో డిపో మేనేజర్ ను శాలువతో సన్మానించి సీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు, అంజి,జన్ను అంజి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 108
శనివారం
05 సెప్టెంబర్ 2026



# కందనూలులో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమల యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు అంగరంగ వైభవంగా ఈదమ్మ గుడి నుంచి ప్రధాన రహదారి నుండి రామాలయం వరకు డీజే పాటలు డప్పుల మూతలతో, మహిళల కోలాటాలకు ఊరేగింపు సాగుకుంటూ రామాలయం చేరుకుని కురువ యాదవ సోదరులతో ఉట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ, మహిళలు కోలాటాలతో ప్రధాన రహదారి గుండా సాగిన శోభయాత్ర చూపర్లకు ఎంతగానో కనువిందు కనబడుచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, సాయిలు, శివుడు, సుధాకర్, కళ్యాణ్, ప్రవీణ్, కౌన్సిలర్లు, యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## విద్యాశాఖాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో బోధనా రంగంలో ప్రతిభతో పాటు, ఉపాధ్యాయ వృత్తిలోని వివిధ అంశాల్లో వారు కనబరిచిన ప్రతిభ, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసిన కృషి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా స్థాయి సన్మానాలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సెప్టెంబర్ 7, 2026న ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు డీఈఓ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎంపికైన 70 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ నగరం, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):
శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ కాళికాంబ కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజని అన్నారు. భక్తి మార్గంలో ప్రజలను నడిపిస్తూ, భగవంతుని సేవలో భాగస్వాములను చేయడంతో పాటు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు ఇస్కాన్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో శాంతి, సోదరభావం, మానవతా విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇస్కాన్ సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ధర్మం, న్యాయం, సత్యం, మానవతా విలువలను ఆచరించాలని ఆయన సూచించారు.

శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో మహబూబ్‌నగర్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రభుత్వ విప్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ రమేష్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు నవనీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, తిరుపతి నాయక్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ఘనంగా 'వేట' ఫైట్ మాస్టర్ కం ప్రొడ్యూసర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):
త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న 'వేట' చిత్రానికి ఫైట్ మాస్టర్ కం ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లా చౌడాపూర్ మండలం మరికల్ గ్రామానికి చెందిన జబ్బగల కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలను యన్మన్‌గండ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సినిమా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ.. తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సినిమా రంగంలో తనకు ఎంతో సహకారం అందిస్తున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

తాను ఫైట్ మాస్టర్‌గా పనిచేస్తూనే 'వేట' చిత్రానికి ప్రొడ్యూసర్‌గా కూడా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులను ఆకట్టుకునేలా సినిమాను రూపొందించామని, త్వరలోనే 'వేట' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందని కృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, అభిమానులు తమ చిత్రానికి అండగా నిలిచి 'వేట' సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి దేవస్థానం గుట్టల్లో అక్రమ మైనింగ్‌పై బీజేపీ ఆందోళన



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 4(వార్త వేదిక సూర్య )
చిన్నచింతకుంట: శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం సమీపంలోని పెద్దగుట్ట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలిస్తున్నారని దేవరకద్ర నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు.

దేవస్థానం రోడ్డు పనుల కాంట్రాక్టు పేరుతో గుట్టల నుంచి భారీగా మట్టి, చెరువుల నుంచి ఇసుకను తరలిస్తున్నారని, ఇందుకు సంబంధించి మైనింగ్ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అధికారులు పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. గుట్టలను తవ్వడం వల్ల ఈ ప్రాంతంలోని పర్యావరణానికి, వన్యప్రాణులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్ల పనులకు బీజేపీ వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ లేదా దేవస్థాన భూములకు నష్టం కలిగించేలా మట్టి, ఇసుకను తరలించడాన్ని మాత్రం సహించబోమని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల అనుమతులతోనే మట్టి, ఇసుకను తరలించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

ఈ విషయంపై గతంలోనూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోనూ వివిధ అభివృద్ధి పనుల పేరుతో అక్రమంగా మట్టి తరలింపు జరిగిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలను అడ్డుకోకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్వ రమేష్, భరత్ భూషణ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డాబా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షుడు బడుగుల రాజేశ్వర్ రెడ్డి, పబ్బా నరేందర్, అశోక్ రెడ్డి, జంపి, లోకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జపాన్ స్టడీ టూర్‌కు జీహెచ్‌ఎం సునీత

## అంతర్జాతీయ బోధన పద్ధతుల అధ్యయనానికి అవకాశం

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ అధ్యయన పర్యటనకు కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. సునీత ఎంపికయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసేందుకు ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు జపాన్‌లో నిర్వహించే స్టడీ టూర్‌లో ఆమె పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా జపాన్ స్టడీ టూర్‌కు ఎంపికైన సునీతను పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆమె నివాసంలో లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్రశేఖర్, స్కూల్ అసిస్టెంట్, హిందీ



ఉపాధ్యాయులు లయన్ కె. అశోక్ కుమార్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సునీతను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, జపాన్ స్టడీ టూర్‌కు ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అను సరిస్తున్న వినూత్న బోధనా విధానాలు, విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే పద్ధతులను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణ విద్యా రంగంలో ఉపయోగపడేలా చేయాలని వారు ఆకాంక్షించారు.

జపాన్ పర్యటన ద్వారా సునీతకు అంతర్జాతీయ విద్యా విధానాలపై మరింత అవగాహన ఏర్పడటంతో పాటు, అక్కడి ఉత్తమ బోధనా పద్ధతులను స్వదేశానికి తీసుకువచ్చే అవకాశం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఆమె జపాన్ పర్యటన విజయవంతంగా సాగాలని, మరిన్ని విద్యా విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# మహబూబ్‌నగర్



# 22ఏ జాబితా నుంచి రైతుల భూములను తొలగించాలి

## 22ఏ జాబితా నుంచి రైతుల భూములను తొలగించాలి

## సిర్పూర్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్ సెప్టెంబర్ 4 ( వార్తా వేదిక సూర్య ):



సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాల రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని, వాటిని వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కౌటాలలో బీఆర్ఎస్ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ భూములను ఎలాంటి కారణం లేకుండా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావుకు కన్నీటిపర్యంతమై తమ గోడు వెళ్లబోసుకున్నారు. రైతుల సమస్యలను విన్న ఆయన మాట్లాడుతూ రైతుల భూములు 22ఏ జాబితాలో చేరడంతో బ్యాంకుల్లో రుణాలు పొందలేకపోతున్నారని, భూములను విక్రయించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం భూములు విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, ఎంఆర్ఓ నుంచి కలెక్టర్ వరకు తిరిగినా న్యాయం జరగడం లేదని అన్నారు.

సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే 42,867 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. కౌటాలలో 6,350 ఎకరాలు, చింతలమానేపల్లిలో 8,878, బెజ్జూరులో 8,325, కాగజ్‌నగర్‌లో 6,690, సిర్పూర్ టిలో 4,406, పెంచికల్‌పేట్‌లో 2,950, దహెగాంలో 5,268 ఎకరాలు 22ఏ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14.50 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపించారు.

రైతులను కబ్జాదారులుగా అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం పట్టా భూములను కూడా 22ఏ జాబితాలో చేర్చుతోందని విమర్శించారు. వందేళ్ల కిందటి రికార్డులను పరిశీలించి భూములను 22ఏలో చేర్చాలని ఆసిఫాబాద్ కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారని, దీనివెనుక ప్రభుత్వ నిర్ణయం ఉందని ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు కూడా ఒకప్పుడు 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ, విషయం బయటకు వచ్చిన వెంటనే దాన్ని తొలగించారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇంటిని జాబితా నుంచి తొలగించినట్టే సిర్పూర్‌లోని రైతుల భూములను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి సెక్రటేరియట్, ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

పేదల భూములను నిషేధిత జాబితాలో చేర్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటిలోగా రైతుల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, లేనిపక్షంలో కోవ లక్ష్మి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట వంటా వార్పు చేపట్టి అక్కడే నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వెయ్యి కుంభకోణాలు, వెయ్యి కబ్జాలు, వెయ్యి అబద్ధాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. 33 నెలలుగా ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని, నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రతి అవ్వ, తాతకు రూ.66 వేల బకాయి పడిందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి పడిందని ఆరోపించారు.

కేసీఆర్ హయాంలో ఏడాదికి 2.60 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులు అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య 86 వేలకు పడిపోయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. రోడ్లు, వంతెనల పనులకు 15 శాతం కమీషన్ల భయంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం లేదని ఆరోపించారు. ఈ నియోజకవర్గంలో ఎన్ని కుట్రలు జరిగినా బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

కోనేరు కోనప్ప, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఒక్కటయ్యారని, ఇక ఏ శక్తి ఎదురొచ్చినా తుఫాన్‌లో కొట్టుకుపోవాల్సిందేనని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. రైతులు దళారులను నమ్మి రూపాయి కూడా లంచం ఇవ్వవద్దని, వారి భూములు వారికి దక్కే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా పోరాడుతుందని భరోసా ఇచ్చారు.

నా ప్రకటనను సంక్షిప్త వార్తగా మార్చండి
నా ఆరోపణలకు స్పష్టమైన ఆపాదన జోడించండి
నా వార్తలో పునరావృతాలను తొలగించండి

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కుంకుమార్చన

**చౌటుప్పల్ సెప్టెంబర్ 4 వార్తా వేదిక సూర్య:** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కుంకుమార్చన కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సంస్థ మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సౌజన్యంతో శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులచే ప్రత్యేకంగా కాశీ నుండి తెచ్చిన శ్రీ చక్రములపై కుంకుమ అర్చన కార్యక్రమం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ భవాని మాత ఆశీర్వాదం కొరకు కుంకుమార్చన నిర్వహించిన ప్రతి భక్తురాలకి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అదేవిధంగా చౌటుప్పల మున్సిపల్ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ ధర్మకర్తలకు అభినందనలు







తెలియజేశారు .కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ , పిల్లలమర్రి మధుసూదన్, శ్రీమతి బత్తుల వాణి విప్లగౌడ్, శ్రీమతి కాసర్ల మంజుల కోఆప్షన్ సభ్యులు శ్రీమతిసంద గళ్ళ విజయ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఉజ్జీనీ మంజుల, పెద్ది స్వాతి కిషోర్ శర్మ ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ, బొబ్బిళ్ళ సంధ్య వర్కాల వెన్నెల, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మోగుదాల వెంకటేష్ గౌడ్, మునుకుంట్ల పద్మావతి, సుర్వి మంజుల, దాడి పద్మ, ముతుకులోజు నీరజ, వనం మమత, సింగిరి కొండశైలజ, బడుగు గౌరీశ్వరి, బొబ్బిళ్ళ యశోద, మన్నె శివరాణి, బొడిగ రాధిక,పగడాల అనూష, మామిడి వెంకటమ్మ,శాలిని, అనూష, ప్రసన్నలక్ష్మి జూకంటి రేవతి, ఎలమొని హారిక, కాసాని ఐలమ్మ, కీర్తన, పార్సి సంధ్య, పార్షి నికిత, బొబ్బిళ్ళ సామ్రాట్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, డాకోజి అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## బాధిత కుటుంబానికి అండగా 'బీర్ల ఫౌండేషన్

**- మల్లెల సిద్ధులు కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ**

**పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు**

**మోటకొండూరు, సెప్టెంబరు 4(వార్త వేధిక సూర్య):-** ఇటీవల అకాల మరణం చెందిన మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన మల్లెల సిద్ధులు మృతి పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా నిలిచారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత సౌజన్యంతో బాధిత కుటుంబానికి 50 కేజీల సన్న బియ్యాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ బొట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొట్ల సంజీవ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బొల్లెపెల్లి శ్రీనివాస్ ,కురుమ సంఘం అధ్యక్షుడు కందారపు కిష్టయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుధగాని ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధగాని శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్, చిర్ర బాల సిద్ధయ్య, కందారపు చిన్న కొమురయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు బొట్ల మహేష్ (అధ్యక్షుడు), యానాల శ్రీకాంత్ రెడ్డి, గంగరాజు వేణు, గుండ్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా వాసులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 4 ,వార్త వేదిక సూర్య :** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి పట్టణ ప్రాంత ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకుడు ఎండి ఇలియాస్ మహమ్మద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు మానవాళికి సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను తెలియజేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడి సందేశాలను ఆచరించి సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షించారు. భువనగిరి పట్టణ ప్రజలు పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకృష్ణుడిని ప్రార్థిస్తున్నట్లు ఎండి ఇలియాస్ మహమ్మద్ తెలిపారు.



## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి డిమాండ్**

**మోత్కూరు, సెప్టెంబర్ 04 ( వార్తా వేదిక సూర్య ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలో ఈనెల 8, 9,10 తేదీలలో జరగనున్న అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని మోత్కూరులో ఏఐవైఎఫ్ ప్రచార జాతను దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది కోటి ఉద్యోగాలు ఇస్తామని యువతను నమ్మించి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ నేటికి 13 ఏళ్లు దాటిన లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని నిరుద్యోగ యువతకు మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాల రోడ్ల వెంట తిరుగుతున్నారని, యువతకు ఉపాధి కోసం కార్పోరేషన్ల ద్వారా కల్పించాలని,



విద్యా వైద్యం ఉపాధి హక్కుల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందన్నారు. యువతకు ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపై యాదగిరిగుట్టలో జరిగే మహాసభలో చర్చించనున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్లపల్లి శేఖర్ రెడ్డి తెలిపారు. 8,9,10 మహాసభలను యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాత మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు చిప్పలపల్లి ప్రశాంత్ మండల నాయకులు ఎడ్ల ఆనంద్, జంగలింగం, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సింహ్మా, డిహెచ్ పి.ఎస్ జిల్లా కార్యదర్శి జిట్ట రాములు, ఏఐటియుసి మండల కార్యదర్శి తొంట తిరుపతయ్య, సిపిఐ అనుబంధ నాయకులు పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, తాడూరి లక్ష్మీ నర్సయ్య, గంగాదేవి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయడం

**- బీసీలను అవమాన పర్చడమే**

**మోత్కూరు, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పద్మశాలి ముద్దుబిడ్డ కొండా సురేఖను రాజకీయంగా ఎదగనివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేశారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ఆరోపించారు. శుక్రవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత 3 దశాబ్దాలపైగా ఎంపీటీసీ నుంచి 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి దాకా అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు చట్టసభలలో సముచిత స్థానం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావోస్తున్న రిజర్వేషన్ కల్పించపోవడంతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి సురేఖను రాష్ట్ర క్యాబినెట్ నుంచి అక్రమంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురేఖను భర్తరఫ్ చేయడం చూస్తుంటే ఇది బీసీ సామాజిక వర్గాన్ని అవమాన పర్చడమేనని అన్నారు. త్వరలో నియమించే మంత్రి పున:: విస్తరణలో బీసీలకు సముచితం స్థానం కల్పించాలని నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు జె.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాధనం ఖర్చవుతున్నా ప్రజలకు దూరంగా ఉండటం ఎందుకు?

**- కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**

**- కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బర్రె నరేష్ డిమాండ్**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా సమస్యలపై స్పందించకుండా అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం సరికాదని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బర్రె నరేష్ విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూ అసెంబ్లీకి దూరంగా ఉండటం ఎంతవరకు సమంజసమని నరేష్ ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్కు ప్రభుత్వం కల్పిస్తున్న జీతం, భద్రత, నివాసం తదితర సౌకర్యాల కోసం ప్రజాధనం ఖర్చవుతోందని పేర్కొన్నారు. ప్రజాధనం నుంచి ప్రభుత్వ సౌకర్యాలు పొందుతున్నప్పుడు ప్రజలకు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన అసెంబ్లీకి అందుబాటులో ఉండాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. కేసీఆర్కు జీతం, భద్రత, ఇతర ప్రభుత్వ సౌకర్యాల పేరుతో ఇప్పటివరకు సుమారు రూ. 21 కోట్ల మేర ప్రజాధనం ఖర్చయిందని నరేష్ ఆరోపించారు. ఈ ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ.. కేసీఆర్పై నమ్మకం ఉంటే ఆయనను అసెంబ్లీకి తీసుకువచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడించాలని సవాల్ చేశారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉందన్నారు. కేసీఆర్ ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూ అసెంబ్లీకి దూరంగా ఉండటం సరికాదని నరేష్ అన్నారు. ప్రజలకు, అసెంబ్లీకి అందుబాటులో ఉండలేని పరిస్థితి ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఆరే ధర్మారెడ్డికి ఘన నివాళులు



**భువనగిరి, సెప్టెంబర్ 4 (వార్త వేదిక సూర్య):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారైన ఆరే ధర్మారెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. సూర్యాపేట జిల్లా కందగట్ల గ్రామంలో ఆయన అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు. అంత్యక్రియలకు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరులు హాజరై ధర్మారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు. భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్మారెడ్డికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- ఉపాధ్యాయుడు సంతోష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి**

**- రూ. 5,000 అందజేసిన పాఠశాల**

**మాజీ కరస్పాండెంట్ సామ భూపాల్ రెడ్డి**

**మోటకొండూరు, సెప్టెంబరు 4(వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల మానస విద్యా మందిర్ పాఠశాలలో 12 సంవత్సరాలుగా గణిత ఉపాధ్యాయుడిగా సేవలందించి, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నీర్నేముల సంతోష్ మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మాజీ కరస్పాండెంట్ శ్రీ సామ భూపాల్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరుకున్నారు. పాఠశాలకు సంతోష్ అందించిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

**- సీఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలి**

**అసెంబ్లీ సమావేశాల్లో నిధులు కేటాయించాలి**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్**

**రామన్నపేట సెప్టెంబర్ 4 ( వార్తా వేదిక సూర్య)** రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రికి నూతన భవనం మంజూరి చేస్తున్నట్లు నకిరేకల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి అసెంబ్లీ సమావేశల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వాసుపత్రి ఎదుట కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ రామన్నపేట మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో సరిపడా పడకలు, వైద్య సిబ్బంది, అవసరమైన మౌలిక వసతులు లేక, పోవడంతో, శిదిలావస్థకు చేరిన భవనంతో పేద ప్రజలు దూర ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నకిరేకల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించవచ్చని అన్నారు. ఇటీవల జిల్లా మంత్రి కోమటిరెడ్డి 6నెలల్లో ఆసుపత్రి పూర్తి చేస్తామని ప్రకటించి రెండు నెలలు కావస్తుందని ఇప్పటికి ఎలాంటి చలనం లేదని అన్నారు. రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎం.డి. జహంగీర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్,మండల నాయకులు గొరిగే సోములు,గాదె నరేందర్,నీల అయిలయ్య, తోలుపునూరి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం,ఎండీ లతీఫ్,ఆముద ఆంజనేయులు, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ మహిళలకు పెద్దపీట

**:పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్**

**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 04, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంతెలంగాణ రాష్ట్రంలో బీసీ మహిళలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ కీలక పదవుల్లో నియమించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, మంత్రిమండలికి ఆత్మకూరు (యం) పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన నేరెళ్ల శారద, కుడా చైర్‌పర్సన్‌గా ఎంపికైన జి. సుధారాణి అలాగే రాష్ట్ర ప్రణాళిక సంఘంలో చోటు దక్కించుకున్న గద్వాల విజయలక్ష్మి లకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమని ఆయన కొనియాడారు.



## విద్యుత్ కోతలతో ఎండుతున్న వరి పంట

**- యాదాద్రి జిల్లా రైతు సుడి మహేందర్ రెడ్డి ఆవేదన**

**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 04,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంకాంగ్రెస్ ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యత లేని కరెంటు, నిరంతర విద్యుత్ కోతల వల్ల వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడుతోందని రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తూక్కాపురం మధిర పోసానికుంటా గ్రామానికి చెందిన రైతు సుడి మహేందర్ రెడ్డి తనకున్న 4 ఎకరాల భూమిలో ఎంతో కష్టపడి వరి పంట సాగు చేశారు. అయితే, ప్రభుత్వం అందిస్తున్న అస్తవ్యస్తమైన విద్యుత్ సరఫరా వల్ల బోర్ల నుంచి సరిగ్గా నీరు పారక, చేతికి వచ్చిన పంట ఎండిపోయే పరిస్థితి దాపురించిందని ఆయన వాపోతున్నారు. రోజులో 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం తీవ్రమైన లో-వోల్టేజ్ సమస్యలు, గంటల తరబడి విద్యుత్ కోతలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. నాణ్యత లేని కరెంటు రావడం వల్ల మోటార్లు కాలిపోవడమే కాకుండా, చేనుకు తగినంత నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంటలను కాపాడేందుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని రైతు సుడి మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి : 2, సంచిక : 108 || శనివారం || సెప్టెంబర్, 5, 2026



# యాదాద్రి భువనగిరి

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**భువనగిరి టౌన్, సెప్టెంబర్, 4 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ శ్రీకృష్ణుని స్మరించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ గౌరవ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకృష్ణుడు చూపిన ధర్మమార్గం, భగవద్గీతలోని బోధనలు నేటి యువతకు, సమాజానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో సానుకూల వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల అందమైన అలంకరణలు, వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఇస్కాన్ సంస్థ నిర్వాహకులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బిజెపి జిల్లా మహిళా మోర్చా లో వలిగొండ మడలానికి ప్రాతినిధ్యం



**వలిగొండ: సెప్టెంబర్ 04 ( వార్తా వేదిక సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మహిళా మోర్చా కమిటీలో వలిగొండ మండలానికి ప్రాధాన్యం కల్పించడం చాలా మంచి శుభ పరిణామం అని బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. నిన్న ప్రకటించిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా కమిటీలో మన మండలానికి మందుల లక్ష్మిని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా, చిన్నం అంజమ్మ ని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ప్రకటించడం చాలా సంతోష దయకమని వారు తెలియజేశారు. పదవులు పొందిన ప్రతినిధులు మాట్లాడుతూ తమకు ప్రాధాన్యం కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా పదాధికారులకు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మండల పదాధికారులకు , మండలంలోని బిజెపి కార్యకర్త బంధువులందరికీ మాకు ఈ పదవులు రావడం వల్ల బిజెపి పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలియజేశారు.

## శ్రీ కృష్ణుని వేషధారణలో చిన్నారులు

### మోత్కూరులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**మోత్కూరు, సెప్టెంబర్ 04 ( వార్త వేదిక సూర్య):** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మోత్కూరు మున్సిపల్ తో పాటు మండలంలో అన్ని గ్రామాలలో ఊట్లు కొట్టి ఘనంగా నిర్వహించారు. పున్న ఆర్విన్ (బాల ) ఎడ్ల అర్జున్ గోపిక ( శరవరి ) శ్రీకృష్ణుని వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు పురుగుల మల్లయ్య, నాయకులు జంగ శ్రీను, పురుగుల వెంకన్న, మరి వెంకన్న పురుగుల రాములు, కొడకల యాదగిరి, నల్ల పక్కీరు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**చౌటుప్పల్ సెప్టెంబర్ 4 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం రోజున 60 వ వార్షిక గోకులాష్టమి శ్రీ కృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, బడుగు మోహన్ బాబు, అధ్యక్షులు, చేనేత సహకార సంఘం చౌటుప్పల, పిల్లలమర్రి మధుసూదన్ 19 వ వార్డు కౌన్సిలర్, దేప రమ్య రాజు 10వ వార్డు కౌన్సిలర్ ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని బాలకృష్ణులచే ఉట్లు కొట్టు కార్యక్రమాన్ని ప్రారంబించారు. తదుపరి స్వామి వారికి డోలారోహణ మహోత్సవం దేవస్థానం ప్రాంగణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు పిల్లలమర్రి చంద్రమౌళి పార్వతీ దంపతులు శ్రీరామ కూరగాయల మార్కెట్ చౌటుప్పల మరియు సంగిశెట్టి ప్రణీత్ కుమార్ హరిత దంపతులు చీకటిమామిడి వాస్తవ్యులచే మహా ప్రసాద నైవేద్యము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు నగదు పారితోషికము చౌటుప్పల పురపాలక సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ అం దించారు. ఈ



కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ఉపాద నోముల రఘునాథ్, గోశిక బాలాజీ, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్, శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి బడుగు సుజాత నరసింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్ , ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్, సమన్వయ కార్యదర్శులు బాల్యం అనిల్ కుమార్, గుర్రం సంతోష్ కుమార్ దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య , బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహ, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య , దుర్గా మాతృమండలి ప్రముఖ్ శ్రీమతి బడుగు సావిత్రి మరియు శ్రీ భావ నాబుషి కళానికేతన్ కార్యవర్గ సభ్యులు, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ పూర్వ అధ్యక్షులు, చేనేత పారిశ్రామిక సంఘం, చేనేత కార్మిక సంఘం, దుర్గా మాతృ మండలి సభ్యులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజీనామా చేయాలంటూ 6న కాంగ్రెస్ మహాధర్నా



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 4 ,వార్త వేదిక సూర్య** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ ప్రమోద్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేగా కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం ద్వారా ప్రజా సమస్యలపై తన బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించా రు. ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ అసెంబ్లీ కార్యకలాపాలకు హాజరు కాకపోవడం సమంజసం కాదని ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా చేపడుతోందన్నారు. మహాధర్నాకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, కార్యాచరణపై చర్చించేందుకు సెప్టెంబర్ 5న ఉదయం 9 గంటలకు సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు సమావేశానికి హాజరై మహాధర్నా విజయవంతానికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



**మోత్కూరు/ అడ్డగూడూరు సెప్టెంబర్ 04 (వార్తా వేదిక సూర్య ):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండలంలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన అల్లు కరుణ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన కరుణ మంత్రికి సహాయనిధి క్రింద దరఖాస్తు చేసుకున్నారు. ఈ సహాయనిధిని స్థానిక ఎమ్మెల్యే సామేల్ దృష్టికి ఆమె కుటుంబ సభ్యులు తీసుకపోగా ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి 400000 ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. ఈ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తాను నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా మధు నియమాకం



**మోత్కూరు , సెప్టెంబర్ 04 (, వార్త వేదిక సూర్య) ;** మోత్కూరు పట్టణానికి చెందిన అవిశెట్టి మధును యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు ఎర్రసనపల్లి సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు మధుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ను బలోపేతం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా కౌన్సిలర్లు మెంట రమణ, కారు పోతుల వెంకన్న,కురిమిళ్ళ ప్రమీల లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోత్కూరు వాసికి అంతర్జాతీయ ఎక్సలెన్స్ అవార్డు



**మోత్కూరు, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 120 ఆర్ గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డ్స్ 2026 సంవత్సరానికి హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు వాసి డాక్టర్ శ్రీదేవి సంద ఎంపికైంది భారత ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వద్ద నమోదైన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజ్ రీసెర్చ్ ( ఐ టు ఓ ఆర్) ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు శ్రీదేవి విలేకరులకు తెలిపారు. అకాడమిక్ పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించడంతోపాటు ఏపీఐ కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కు సంబంధించిన కార్యక్రమాలలో తన సేవలను గుర్తించి ఎక్స లెన్స్ అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో చూపుతున్న ప్రతిభ అకాడమిక్ రంగంలో అందిస్తున్న సేవలను గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం సంతోషంగా ఉందని శ్రీదేవి తెలిపారు. శ్రీదేవికి పురస్కారం లభించిన పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు



**వలిగొండ: సెప్టెంబర్ 4 ( వార్త వేదిక సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు, భక్తులు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం నుంచే స్థానిక ఆలయాలు భక్తుల జయజయధ్వనులతో నవనీత చోరుని నామస్మరణతో మారుమోగాయి. సాయంత్రం వేళ మండలంలోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఉట్లోత్సవం' కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఉట్లు కొట్టేందుకు యువకులు, పిల్లలు పోటీపడగా, గోవింద నామస్మరణల నడుమ వేడుకలు అత్యంత కోలాహలంగా సాగాయి. వయోభేదం లేకుండా చిన్న, పెద్ద అందరూ ఈ సంబరాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**